
# ఆ అమ్మాయి మీద పనిచేసిన అభ్యుదయ భావం




శరత్‌బాబు బెంగాలులో పుట్టాడు. ఆ సంగతి మాకు తెలుసు ననకండి. మాకు తెలియదు.

శరత్‌బాబు నవలలు రాయలేదు, ఇప్పటికీ నటిస్తు, ఆ మాట కొస్తే ఇరవయ్యొకటిపైబడిన యువకుడు. తల్లిదండ్రులు అప్పన్న అంధ్రులు.

తండ్రి పేరు యునే శరత్ ప్రసాదరావు గోపాలం. ప్రస్తుతం ఏదో నందస్వామి. ఆనందస్వామి అనారి కాబోలు. తల్లి పేరు చెప్పకుండే బదులు ఆవిడ ఆత్మకి శాంతి కలుగునాక అందాం. ఆవిడని శరత్ బాబు ఎరగడు.

బెంగాలు రైల్వే రికార్డులో మున్నూట్యాభై పాటు వై. వై. పి. ఆర్. బి. పాలెం అన్న పేరు కనబడుతుంది. అది రామగోపాలంగారి పూర్వాశ్రమ చరిత్ర. ఆయన స్వస్థలం కాకినాడ.

ఉలి జాన్ని కలిగించే కలకత్తా యూనివర్సిటీ పోతూ తిరిగిన వాడు శరత్. తిరిగి ఎమ్. ఏ. పూర్తి చేశాడు. తండ్రి లాగే రైల్వేలోనే చేరాడు. అతను మన ప్రాంతాన్ని ఎరగడు. ఎప్పుడయినా తండ్రి ఇటు వచ్చినా, అతను రావడం కుదర లేదు. కాబట్టి మన శరత్, ఠాగూరు పాటకులకి బెంగాలీల

జీవితం ఎలా తెలుసునో అతనికి ఆంధ్రుల జీవితం అలా తెలుసును అంటే సాహిత్యం ద్వారా.

అతనికి స్వస్థలం వచ్చే అవకాశం రాలేదనే కంటే అవసరం రాలేదనుకుంటే బాగుంటుంది. రాబోయిన సంబంధా లేవో ప్రవాసాంధ్రుల నించే రాబోయాయి తెండు. కాకినాడలో ఒకనాడు ఉండే పాతిక ముప్పయి కుటుంబాల బంధువులూ పదిపదిహేను పూళ్ళలో సర్దుకున్నారు. అటు నుంచి పిల్ల నిస్తామంటూ ఎవరూ రాలేదు. ఇది మూడో కారణం.

అయితే అవకాశం అవసరం రెండూ లేకపోయినా తనలో ఉన్న ఏ తృష్ణనో తీర్చుకునేందుకు మనిషి అప్పుడప్పుడు కొన్ని పనులు చేస్తూ ఉంటాడు. శరత్‌బాబు ఇప్పుడు రెండు నెలలు శెలవు తీసుకుని కాకినాడ బయలు దేరడంకూడా అలాటిదే. పరాయి స్థలంలో కొంతమంది తెలిసిన వాళ్ళతో స్నేహితులతో గడపడం అన్న అనుభవం తన కెప్పుడూ ఉన్నదే. సొంత స్వస్థలంలోనే పరదేశిలా గడపడం అన్న అనుభవం ఎలా ఉంటుందో చూద్దామన్న తపనతో బయలుదేరాడు. చూస్తే ఆంధ్రలో ఉన్న మిగతా బంధువులనికూడా చూడొచ్చును.

మరోక సంగతికూడా ఉంది. ఆరేళ్ళ కిందట తన తండ్రికి ఉత్తరం రాసిన స్నేహితు డెవరో ఉండాలికాకినాడలో వాళ్ళ ఇంటికికూడా వెళ్ళొచ్చును.

ఆయన కప్పటికి అయిదుగురు ఆడ పిల్లలున్నారుట. పెద్దదాన్ని చూస్తే కడదాన్ని చూడక్కర్లేదని చెప్పి రెండో అమ్మాయి ఫొటో పంపాడు. పెద్దదానికి కొంచెం బలహీనం—(అంటే తనకి ఆ అమ్మాయి కంటే ఒక్క ఏడాదే వయసు ఉన్నందువల్ల అంతగా తగదని ఆయన అభిప్రాయం). అయినా తనకి నచ్చితే ఆయన కేం బాధ లేదన్నాడు. అలాగే మిగతా పిల్లలలో ఎవరు నచ్చినా చేసుకోవచ్చును. పిల్లవాడిని కనుక్కుని నీ అభిప్రాయం రాయి అన్నాడాయన ఆ ఉత్తరంలో.

తాజా కలంలకి ముఖ్యమో కాదో తెలియని విషయం ఒకటి ఎంతో వివరంగా ఉంది. ఆడపిల్లల వయస్సులు వరసగా 24, 19,17, 15,14 సంవత్సరాలుట. 'ఇక్కడో విచిత్రం ఉంది. మొదటి ముగ్గురికీ రెండేసి ఏళ్ళు తేడా ఉన్నట్టూ కడమ ఇద్దరికీ ఏడాది వార ఉన్నట్టూ స్థూల దృష్టికి కనబడి నా పిల్లల కీ ఖచ్చితంగా ఏణ్ణర్థం వార ఉంది. మా ఇంటి కెవరు వచ్చినా కబుర్లలో వచ్చే మొదటి సగతి ఈ వింత గురించే—నీకూ రాస్తున్నా విప్పాకు' అని.

మధ్యలో విశాఖపట్నంలో దిగి ఒక రోజున్నాడు శరత్. తరవాత కాకినాడ చేరుకున్నాడు.

కాకినాడ రాగానే ఎవరో అనుకుంటూ ఉండగా విన్నాడు 'సెకండ్ మద్రా సంటారు దీన్ని మన పూరంత అందమైన పూరు ఆంధ్రాలో మరోటి లేదు.'

'మనపూ'రని ఎంత గొప్పతో అనుకోగలుగుతారు ఇక్కడ పుట్టి పెరిగిన వాళ్ళు! అనిపించింది.

పాత కొత్తల మేలు కలయిక కాకినాడ. పాతపట్నం కొత్తపట్నం ఉన్నాయనే కాదు. సంప్రదాయంలోని మంచి ఏదో మిగిలిన ఆధునికులైన ప్రజ లున్నందు వల్లా, ప్రశాంతంగా ఉండే విశాలమైన పూగాయి

**సమత**

**భగవంతుడు మనుష్యుల మధ్య విభేదాలు సృష్టించలేదు. మానవు లందరూ సమానులే, అందరూ స్వతంత్రులే, అన్నీ సహోదరులే.**

— వజ్జ్సీ

నందువల్లా కూడా.

దిశ సార్చకుండా ఉంటే చాలు సముద్రంలో పడ ఎలా వెళ్ళినా గమ్యం చేరుకుంటుంది. అలాగే కాకినాడలోసకూడా. ఉదాహరణకి మెయిన్ రోడ్డు నించి గాంధీ నగరానికి వెళ్ళాలంటే ఎన్నో దారులు.

ఎగుడు దిగుళ్ళు లేని పూరు. నగరంలో ఎగుడు దిగుళ్ళు ఎంతగా ఉంటాయంటే నగరానికి అందం ఉండదనిపించి అలాటిచోట్ల కట్టేరేమో అనిపిస్తుంది. కాకినాడ విశాలమైన ఇల్లుల్లా కనిపిస్తుంది. పూళ్ళలా కనబడ్డానికి కూడా విశాఖ లాటివాటికి అలా కట్టేరేమోగా మరి. ఏమయినా కాకినాడకి ఏ లోటూ లేదు.

హోటల్లో మకాం పెట్టేడు. ఒక మూగ ఆత్మీయుడి పట్ల కలిగే అభిమానంతో ఆ పూరిని చూడసాగాడు.

నాన్న స్నేహితు డింటికి నాలుగు రోజులదాకా వెళ్ళాలనిపించలేదు. అది ఎక్కడుందో సరిగా తెలియక పోవడం ఒక కారణం. ఉత్తరం రాసిన ఆరేళ్ళకా వెళ్ళడం అని సంకోచం ఒక పక్క. అప్పుడు సమాధానం అనుకూలంగా రాయలేదు కదా అన్న బాధ మరో పక్క. 'అబ్బాయికి ఇంకా పెళ్ళి చేసుకునే ఉద్దేశం లే'దని తండ్రి రాశాడు.

ఎందుకులేదో తను తండ్రికి సరిగా చెప్పలేదు గాని ఆయన అసాధ్యుడు. జాగ్రత్తగా తనని మాట్లాడించి ఆరా తీసి ఆయనకి రాశాడు.

"అబ్బాయి మన తరహా కాదు. అభ్యుదయ భావాలతో పెంగిన వాడు. నువ్వు అయిదుగురిలో ఎవరినైనా చేసుకోవచ్చునని రాయడంతో ఆ పిల్లల్ని వ్యక్తిత్వాలు గల వారిగా తీర్చి దిద్దలేదనీ, తమ ఇష్టా ఇష్టాలని ప్రకటించేవారిగా తయారు చెయ్యలేదనీ పూహిస్తున్నాడు. అది అపోహ అని నాకు తెలుసనుకో. ఇంతమంది ఆడపిల్లలున్న తండ్రి అనుభవమే అలా ఉంటుంది. పిల్లల్ని చూడవచ్చినవారూ, ఇతరులూ కూడా ఆ అమ్మాయిల పట్ల ఎంచుకో అక్కర లేకుండా ఎవరినైనా చేసుకో వచ్చుననే వైఖరి కనబరుస్తారు. ఒకలా నువ్వు చాలా అదృష్టవంతుడివి.

"తల్లిలేని పిల్లవాడు శరత్‌బాబు. మంచి తెలివైన వాడు. ఇప్పటికే ఎన్నో జీవిత సత్యాలని జీర్ణించుకున్నాడంటే నువ్వు నమ్ముతావో లేదో. అందుకే అతనికి నేనేమీ చెప్పను. అతని స్వాతంత్ర్యం అతనిది అన్నట్టు చూస్తాను. ఏ వాడో నీ లాంటి వాళ్ళ బాధల్నీ, దృక్పథాల్నీ అర్థం చేసుకోవడానికి వీలుగానే నడుస్తుంది అతని జీవితం. ఈ తండ్రి అయినా అతని కెన్నాళ్ళు? ఇల్లాలు లేని గృహస్థాశ్రమంలో ఇరవై ఏళ్ళు పైగా ఉంటూ, ఎప్పటి కప్పుడు నా మార్గాన్ని నేను వెతుక్కోక పోతే ఎలా అనుకుంటూనే ఉన్నాను. అబ్బాయి జీవితంలో కుదురుకోగానే నన్య సిద్ధామని ఉంది ..."

దీన్ని రాసిన లెటర్ హెడ్ పుస్తకం అలాగే వదిలి తండ్రి ఏదో పనిమీద వెళ్ళగానే చదివి గప్‌చిప్‌గా అక్కడ పెట్టేశాడు శరత్‌బాబు.

కాదన్నా తండ్రి ఏం రాసేడో అన్న కుతూహలం మాత్రం పోలేదు అతనికి.

కాదనుకున్నా అతన్ని కాకినాడ రప్పించడంలో ఆ అమ్మాయిల పాత్ర లేకపోలేదు.

ఆ నాన్నగారి స్నేహితుడి పేరు చిన్నారావు. కొంత కాలం ఏదో టోకు వ్యాపారం చేసేడు. దాన్నిబట్టి వర్తకులని వాకబుచేసి ఆయన ఇల్లు తెలుసుకోవలసి వచ్చింది. గాంధీ నగరంలో ఒక చక్కని పెద్ద ఇల్లు. మేడ కాదు.

గేటు చప్పుడుకి డ్రాయింగ్ రూంలో ముడుచుకు కూర్చున్న జాతి కుక్క లేచి నిలబడింది. వాలిక ఆడిస్తూ తనని నిశితంగా చూసింది. ఈ కుక్కలు ఎప్పుడూ ఎవర్నో కరవడానికి ఆవురావురు మంటున్నట్టు అలా వగరుస్తూ నాలిక విసురుతాయేమిటి చెప్మా అనుకున్నాడు. కుక్క ఒకసారి లోపలికి చూసి మెల్లిగా 'భౌ' అంది. మంచి తెలివైనదిలా ఉంది. కాలింగ్ బెల్ చెయ్యవలసిన పనిమాత్రం చేసింది.

చక్కని ఇల్లూ, కుక్కా, బాగా సంపాదించి ఉంటాడు చిన్నారావు టోకు వ్యాపారంలో. ఎంత సంపాదించకపోతే ఇంతమంది కన్యల్ని సాగనంప గలుగుతాడు.

"ధీ రా!" అంటూ ఒక యువతి లోపలినుంచి డ్రాయింగ్ రూమ్‌లోకి వచ్చింది.

కొత్త వాళ్ళెవరయినా వచ్చినప్పుడు తల్లి దగ్గరికి వెళ్ళే చిన్న పిల్లలా కుక్క యజమానురాలి దగ్గరికి వెళ్ళి నించుంది. అన్నీ మంచి అలవాట్లే కాబోలు.

"చిన్నారావుగారిల్లిదేనాండి?" అనడిగేడు శరత్‌బాబు.

'ఆఁ రండి' అంది ఆమె. కుర్చీ చూపించింది.

కూర్చుంటూ ఉండగా 'మా అమ్మా నాన్నా పెళ్ళికి వెళ్ళారు' అని చెప్పింది.

కుక్క తన బాధ్యత తీరిందన్నట్టు మళ్ళీ మూలకి వెళ్ళి ముడుచుకుని కూర్చుని కళ్ళు చిట్లించి మూసుకుంది.

"అరె!" అని మాత్రం అని తర్వాత ఏం మాట్లాడాలో తోచక పూరుకున్నాడు శరత్‌బాబు.

అందుకా ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. ఈమె చిన్నారావు కూతురే అన్న మాట. ఆఖరి అమ్మాయి కాబోలు అనుకున్నాడు. మిగతా వాళ్ళకి పెళ్ళిళ్ళయి పోయినాయూ?

ఫోటోనిబట్టి పూహించినదానికన్నా చక్కగా ఉంది. అదొక రంగులో ఉంది. అది గులాబి ఎరుపో, పసిమి ఛాయో తెలియనంతలా ఉంది. దీనినించి దానికీ దానినించి దీనికీ మారుతూ కూడా ఉంటుందా అనిపించేలా ఉంది.


ఆమె కూడా ఒక కుర్చీలో కూర్చుంది. 'మీకు మా నాన్నగారు ఎలా తెలుసు?' అనడిగింది.

'నిజానికి మీ నాన్నగారు నాకు తెలియదు' అన్నాడు శరత్ కథ మొదలు పెడుతున్నట్టు.

'ఆఁ?'

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధ సినిమా వారపత్రిక

రా మ తీ ర్థ బ్రా హ్మీ ఆ యి ల్
స్పెషల్ నం. 1 జిడ్డు
చుండ్రు, జుట్టు రాలిపోవుటను నివారించే ఒక అమూల్యమైన ఔషధీకృతమైన తలనూనె. ఇది విలువయైన అనేక దినుసులతో శాస్త్రీయంగా తయారు చేయబడినది. మెదడును చల్లబరచి ఆరోగ్యాన్ని అభివృద్ధి పరచి, సుఖనిద్ర నిస్తుంది. శరీర మర్దనకు మిక్కిలి ఉత్తమమైనది. ప్రతివారికి అన్ని ఋతువుల లోను ఉపయోగమైనది.
ప్రతి చోట లభిస్తుంది
శ్రీ రా మ తీ ర్థ యో గా శ్ర మ ం
దాదర్, సెంట్రల్ రైల్వే, బొంబాయి-400 014. ఫోన్ : 442899




'మా నాన్నగారికి మీ నాన్నగారు స్నేహితులు !
'ఆహా!' అబ్బో ఇంకేం అనటు.

'నాపేరూ—' అని కొంచెం ఆగి ఇంటి పేరుతో సహా చెప్పాడు, తెలుగువాడినే అని కూడా చేరుస్తూ.

తన కథ ఎక్కడ మొదలు పెట్టాలో, ఎల చెప్పుకోవాలో, ఎంత చెప్పుకోవాలో తెలియక అతను కొంచెం తికమకపడుతు .

అయితే ఆ అవసరం లేదన్న సంగతి అతనికి తెలియదు.

'అరె! మీరా! నా తెలివి చూడండి. ఆ సంగతి ముందే కనుక్కున్నాను కాదు. కాఫీ తెస్తానుండండి' అంటూ తొట్రుపాటుతో లోపలికి వెళ్ళి అంతలో స్క్రైవ్స్, స్పాన్‌లాటి కొన్ని బొమ్మల పత్రికలతో తిరిగొచ్చింది. చూస్తుండగానే ఇన్స్టంట్ కాఫీ తయారు చేసి తీసుకొచ్చింది.

'అన్నట్లు నా పేరు శ్రీకుమారి. మేం అయిదుగురం అక్కచెల్లెళ్ళం అని మీకు తెలుసుగా. నేను ఏ అయిదో దాన్నో అనుకుని ఉంటారు మీరు ఇక్కడికి రాగానే. అవునా?' అంది నవ్వుతూ.

అతని కొత్త సిగ్గు పోగొట్టడానికి కలుపుగోలుగా మాట్లాడటం మొదలు పెట్టింది.

తెలుగువాళ్ళ ఆడ పిల్లల్లో ఇంత సౌమ్యం ఉంటుందా అనుకుంటూ విన్నాడు. ఆ తర్వాత అతను ఆమెని ఒక తెలుగు వాళ్ళ ఆడపిల్లగా చూసే అలవాటు నించి తప్పుకోలేదు.

'నిజమే సుమండీ. మీకు ఆలోచనలను తెలుసుకోవడం వచ్చునా?' అన్నాడు శరత్ తన మొకబడి పోకూడదని.

'లేదండీ. మా ఇంటి కెవరొచ్చినా అలాగే అనుకుంటారు. అందుచేత వూహించేను. ఇంతకీ నేను మూడోదాన్ని—మీకు సూచించినది మా చిన్నక్కయ్యని. మాకందరికీ పేరులో రెండో భాగంగా కుమారి ఉంటుంది. సుభద్రాలక్ష్మి, శ్రీ, గిరి, సూర్య కుమారీలు. నాకు తప్ప మిగితా అందరికీ పెళ్ళిళ్ళు ఆయేయి. మాకు అన్నదమ్ములు లేరు. అదీ మీకు తెలుసుగా?'

''ఆ మీ నాన్నగారు రాశారు.'

'కాఫీ కుదిరిందా?'

అప్పటికి గుర్తొచ్చింది కాఫీ తాగుతున్నప్పుడు దాని రుచి తెలుసుకోవడం మరిచిపోయేడని. సింహావలోకనం ద్వారా తెలుసుకుని— 'చాలా బాగుంది' అన్నాడు.

'ఎక్కడుంటున్నారు?'

ఫలానా లాడ్జి ఫలానా, హోటలయితే ఇంకా బాగుండేది కదా! కావాలనే సామాన్యమైన హోటల్‌లో దిగేడుట తను. కలకత్తాలో ఉనా సరదాకయినా రిట్జ్‌లా, బ్లిట్జ్‌లా చూడడుట.

శ్రీ నవ్వింది.

కొంచెం సేపు రాజ్యం చేసిన నిశ్శబ్దానికి సరుసీ ద్యుతి కలిగిస్తూ 'మీ కుక్క పేరు థీటా కదూ? అదేమిటి అలా ఉంది?' అన్నాడు శరత్.

''అది గ్రీకు అక్షరం కదూ? గ్రీకుల దేవయినా శక్తికి చిహ్నంగా పనికొస్తుందని నాన్నగారి కెవరో ఈ పేరు చెప్పేరుట.''

'నాకు తెలుసు లెండి. నేను లిటరేచరు ఎమ్.ఏని. బాదరాయణ సంబంధంలాటిది.

'నిజంగా? నేనూ అదే. కాని తెలుగులో పెద్దగా కృషి చెయ్యలేదు.'

సుమారు ఒక పావు గంట సంభాషణ నడిచింది.

దాదాపు డెబ్బై ఏళ్ళ స్త్రీ గేటు తీసుకుని లోపలికి వచ్చింది. కొంచెం నడుం వంగి మూగుతూ నడుస్తోంది. ఒవల్టీన్ రంగు తేలిక పట్టుచీర, డిసెంబరు పువ్వుల నీలపు శాటిన్ జాకెట్టూ వేసుకుంది. సన్నని చంద్రహారాలు కొత్త వాటిలా ఉన్నవి మెళ్ళో ఉన్నాయి. చేతులకి ఒక్కొక్క బిడ్డీ గాజు ఉంది. జుత్తు ముడి వేసుకుంటూ వచ్చింది.

శ్రీ లేచి వెళ్ళి చెయ్యి పట్టుకుని తీసుకొచ్చి ఆవిడని ఒక కుర్చీలో కూర్చోపెట్టింది. 'ఈవిడ మా మామ్మగారు' అంది.

'నమస్కారం' అన్నాడు శరత్.

'ఈ అబ్బాయెవరే శ్రీతల్లీ?'

'ఈయనా? నువ్వెరగవులే మామ్మా! యజ్ఞేశ్వర ప్రసాదరామగోపాలంగారనీ మునుపు మన వూళ్ళో ఉండేవారు'

ఆవిడ ఒక ఇంటి పేరు చెప్పి వారి అబ్బాయి రామగోపాలమేనా? అనడిగింది. 'అతన్ని నే నెరక్కపోవడమేమిటే—ఇంకా నువ్వెరగవు' అంది.

మామ్మ ఏదో పెద్ద చలోక్తి మాట అన్నట్లు శ్రీ నవ్వింది. 'నేనెలాగా ఎరగను మామ్మా. అయితే నీకు వీరి నాన్నగారు బాగా తెలుసన్న మాట?'

'ఆఁ. ఎప్పుడూ మనింట్లోనే మీ నాన్నతో ఆడుకుంటూండేవాడు. ఇంకా పని చేస్తున్నాడా?'

'లేదండీ. రిటైరయి పోయారు.'

'పోన్లె పాపం. మరి నువ్వు ఇదేనా రావడం? సామాను ఎక్కడ పెట్టించావమ్మా శ్రీ? కాఫీ అయినా ఇచ్చావా? ఈ సమయానికీనేను వాళ్ళవరింటికో వెళ్ళి కూర్చోవాలా?'

'సామాను హోటలులో భద్రంగా ఉందిట మామ్మా. తాళం వేసొచ్చారు గదండీ?' అంటూ నవ్వసాగింది శ్రీతల్లి.

ఆ మామ్మ గంభీర ముద్ర దాల్చింది.

'తాళం వేసొస్తాడు, రాడూ మరి? నీ హోటికి తాళం వెయ్యాలి' అంటూ ఆవిడ పెద్ద ఉపన్యాసం ఇచ్చింది.

సేదదాసి పెద్దమ్మలూ పూట కూళ్ళమ్మల దగ్గిర మొదలు పెట్టి ప్రివేన్ రెస్టారెంట్ల వరకూ వచ్చింది అన్నిటినీ విమర్శించింది. తను వాళ్ళింటికి వచ్చెయ్యాలన్నది ఆవిడ ఉద్దేశం కాని హోటళ్ళ మీద ఏదో దురభిప్రాయాన్ని వ్యక్తం చెయ్యడం కాదని గ్రహించాడు.

'పోనీ చిన్నారావుగారు వచ్చాక వస్తాను. ఈ లోపునక్కడ నాకు చాలా హాయిగా!ఉందికూడాను.'

'చిన్నారావుగారూ,కన్నారావుగారూ అంతా నాలుగు రోజుల్లో వచ్చేస్తారు నాయనా! ఆ పాటి హాయిగా ఇక్కడ ఉండకపోదు. పెద్దదాన్ని నే నేమీ చెయ్య లేకపోయినా అమ్మడు అన్నీ చూసుకో గలదు.'

'నందో రాజా భవిష్యతి' అన్నాడు శరత్ పెద్దావిడ కేదా అని 'తరవాత ఏమయితే అదవుతుంది' అన్న దానికి సంస్కృతాన్ని ఉపయోగిస్తూ.

> **దూరంలో అస్పష్టంగా ఉన్న దానిని చూడడం కన్న, దగ్గరలో స్పష్టంగా ఉన్న దాన్ని చూడడం మంచిది.**
>
> — కార్లయిల్

'అదీ మాట. ఇహ వెళ్ళి రా. అన్నట్టు డ్రయివర్‌కి సెలవిచ్చేశాడు గదా మీ చిట్టి నాన్న—ఇప్పుడెలాగ తల్లీ?'

'కంగారు పడకు మామ్మా.' అని ఫోను దగ్గిరికి వెళ్ళి రిసీవరు ఎత్తి ఏదో రహస్య మార్గాన్ని తెరుస్తున్నట్టు డయల్ చెయ్యసాగింది శ్రీ టాక్సీ కోసం ఫోను చేసింది.

'శరత్ రాజా భవిష్యతి' కాబోలు' అనుకున్నాడు శరత్.

అతని మకాం వీరింటికి మారింది.

*　　*　　*

పేకాట పనీమా చూస్తున్నాను ఒకసారి. నాయికా నాయకుల పుట్టం చాలా పట్టుగా ఉంది. ఎవరి మాటలో నా చెవిన పడ్డాయి.

'వాళ్ళిద్దరికీ పెళ్ళవుతుంది' అన్నా రొకరు.

'అవదవదు.' ఖండన మరొకరిది.

'అఖర్ని అవుతుంది'. రాజీ కుదిర్చినది ఇంకొకరు

నేను మట్టుకు వారికి పెళ్ళవుతుందా లేదా అని ఆలోచించకుండా అప్పటి కథలో లీనమై చూస్తున్నాను.

సామాన్యులకి వివాహం. వేదాంతులకి జీవితం. ముఖ్యం అన్న సంగతిని తెలియ జెయ్యడానికి రాశాను.

శ్రీ శరత్తులకి వివాహం అవుతుందో లేదో అప్పుడే చెప్పను. కాని, దానికి సంబంధించి జరిగిన సంభాషణలు కొన్ని రాస్తాను.

'మా నాన్నగారి ఉత్తరం మీకు కోపం తెప్పించ లేదు గద?' అన్నాడు ఒకనాడు శ్రీతో శరత్—తామిద్దరే ఉన్నప్పుడు.

'లేదండీ—కోపం ఎందుకు?' అంది. అంతలో ఆమెకి నవ్వొచ్చింది. కొంగు అడ్డం పెటుకుని నవ్వి అంది.'ఆయన ఉత్తరంలోని మీ అభ్యుదయ భావం మాఅక్కచెల్లెళ్ళ మీదచక్కగాపని చేసింది.'

'ఏ విధంగా?'అని ఆసక్తితో కుర్చీలోముందుకు వంగాడు శరత్.

'మీకు రాసినట్టే మా నాన్నగారు ఇతరులతో కూడా మాట్లాడి మా అయిదుగురికీ టోకుగా సంబంధాలు తీసుకొచ్చే వారు. వచ్చిన ప్రతీ సంబంధాన్నీ మా అక్కయ్యలూ, చెల్లెళ్ళూ తిరగ్గొడుతూ ఉండేవారు. అదేమంటే రామగోపాలం మామయ్యగా రేమన్నారు? ఇష్టాయిష్టాలని వ్యక్తం చెయ్యలేని వాళ్ళుగా తయారవ కూడదనేగా? అనేవాళ్ళు. చూసి చూసి మా నాన్న మూడు సంబంధాల నోటీసు జారీ చేశారు. మూడుసంబంధాలని వరసగా కాదంటే నాలుగో సంబంధం అతనికి బలవంతంగా పెళ్ళి చేసేస్తామన్నారు. నలుగురిలో ప్రతిదానికీ కుదిరినది నాలుగో సంబంధమే. పెంకితనమే కానీ చివరి కెవరూ బాధ పడలేదు.'

'మరి మీ మాట?'

'నేను చిన్నప్పటినించీ కొంచెం గాంభీర్యం ఉన్న దానినే. మీతో నవ్వుతూ మాట్లాడుతున్నానంటే ఇది వేరు. నేను చదువుకుంటానని చెప్పగానే నాన్న ఇహ నా జోలికి రాలేదు.'

'మీ మీద నా అభ్యుదయ భావం పని చెయ్య లేదా?'

'చేసింది'

'చెప్పరేం?'

'ఎలా అనుకున్నారు?రస్కిన్, రసెల్, బుద్ధుడు గాంధీజీ, వివేకానందుడు మొదలయిన గొప్ప గొప్ప వారి పుస్తకాలు దీక్షగా చదివాను.'

'మా నాన్నగారి ప్రభావం పడిందా లేదా అని కాదు నే నడిగింది.'

'మీ చిలిపితనం నాకు మొదటినించీ తెలుసు. నే నేమీ యోగినినీ, సన్యాసినినీ అయిపోదామనుకో లేదు. ఎవరి కయినా జీవిత సత్యాలు తెలుసుకోవడం అన్వేషించాలనే కోరిక ఉండడం అవసరమనిపించింది. మిగతా సాహిత్యం ఎలాగూ చదువుతానని మీకు తెలుసుకదా. వ్యక్తిత్వం రావడానికి అదే రాజమార్గమనిపించింది.' అది.

శ్రీకుమారి తన కోసం మీదు కట్టుకు కూర్చొన్నట్టు నిరీక్షిస్తూ ఉండిపోయింది ఇన్నాళ్ళూ అని తెలిశాక ఎంత ఆనందించాడో అంత జాలి పడ్డాడు శరత్.

దేశాటన ప్రేమకీ పెళ్ళికీ అవకాశం ఇస్తుందట.

ఒకసుముహూర్తాన చిన్నారావు అల్లుళ్ళ కూతుళ్ళ సర్వ సభ్య సమావేశం ఏర్పరిచి అందులో శ్రీకుమారి వివాహం గురించి అధికారికంగా ప్రకటించాడు.

వెంటనే అంతా తలో దిక్కుకీ వెళ్ళి పనులు అందుకున్నారు. ఆ సన్నాహాలనీ సంరంభాలనీ అలా వదిలేసి—మన వూహ అనే కెమెరాని ఇంకొకరి వైపుకి తిప్పుదాం.

కథకి అంతగా సంబంధం లేని ఏదో దృశ్యంతో సినిమాలని ముగిస్తారు చూశారా, ఈ కథనీ అలా ముగిద్దాం.

ఎక్కడో ఉత్తరాదిని తను పని చేసిన స్టేషన్లలోనే ఒక మోస్తరు పెద్ద స్టేషన్లో బుకింగ్ ఆఫీసు దగ్గిర నించున్నాడు ఒక సన్యాసి. అతని చేతిలో కొత్త నోట్లున్నాయి. స్లీపర్‌కోచ్‌లో ఫస్ట్ రిజర్వ్ చేయించు కుందుకు వచ్చే డతను.

అతను వెళ్ళేది కాకినాడ. ★


దీర్ఘ వ్యాధులకు ఉత్తమసిద్ధవైద్యం!



నరముల బలహీనత
ధాతుపుష్టి యవ్వనశక్తి
హెర్నియా చర్మవ్యాధులకు
పోస్టు ద్వారా కూడా కలదు
వరిబీజం (బుడ్డ)
మూత్రవ్యాధులకు
ఆపరేషన్ లేకుండా-రండి

డా॥ దేవర, ఫోన్: 551, మార్కెట్ సమీపమున, తెనాలి.

(బ్రాంచి: 26, వార్ బోగ్ రోడ్, మద్రాసు—1)